

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




**చెస్ 'చెక్‌మేట్ మారథాన్'లో ప్రపంచ రికార్డు సృష్టించిన చంద్రబాబు మనుమడు దేవాన్ష్**

2


ఖమ్మం

: fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 325 పేజీలు: 8+16 వెల: 6.50


# మిల్లర్ల మాయలో ధాన్యం దైన్యం



మిరాసిపల్లి గుట్టల్లో అధికారులు పట్టుకున్న ధాన్యం

## యథేచ్ఛగా నల్ల బజారుకు తరలుతున్న లక్షల బస్తాలు

### చోద్యం చూస్తున్న అధికారగణం

### సిఎంఆర్ ధాన్యంపై కొరవడిన పర్యవేక్షణ

### మిరాసిపల్లి గుట్టల్లో భారీగా నిల్వ చేసిన డంపు

### మహబూబ్‌నగర్‌లో పట్టుబడిన రూ. 20 కోట్ల ధాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:** రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపుకు బ్యాంకుగ్యారెంటీలు, మిల్లుసామర్థ్యాలు వంటి ప్రమాణాలు త్రోసిరాజని కాసుల కక్కుర్తితో ధాన్యం మిల్లులకు కేటాయించడంతో దర్జాగా మిల్లర్లు నల్లబజారుకు తరలిస్తున్నారు. మిల్లర్లపై సివిల్ సప్లయ్ అధికారులు ఉదారత,కొరవడిన పర్యవేక్షణ కారణంగా రాష్ట్రంలో అనేక మిల్లులలో కేటాయించిన ధాన్యం ఇప్పటికే తరలించుకుపోయి రహస్యస్థలాలో భద్రపరుచుకొన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం ఐకెపికొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం మిల్లులకు కేటాయిస్తుంది. మిల్లుకు కేటాయించి ధాన్యం మిల్లుల సమీపంలో గోదాముల్లో భద్రపరుచుకోవాలి. కోట్ల రూపాయల విలువకలిగిన ధాన్యం కేటాయించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా అధికారులు తనిఖీలు నిర్వహించడంలేదు. మిల్లర్లకు ధాన్యం పక్కదారి పట్టించేందుకు అమ్యామ్యాలకు మరిగిన అధికారులు కాపలాదారులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలో దొడ్డు రకం ధాన్యం, సన్నరకం ధాన్యం రైతుల నుంచి సేకరణ చేస్తున్నారు. వచ్చే రెండు నెలలో సన్నబియ్యం

>>2

# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత అవార్డు

**'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను ప్రదానం చేసిన ఎమిర్ షేక్ మిశాల్ అల్ అహ్మద్**



ఆదివారం ప్రధాని మోడీకి 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' అందజేస్తున్న కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్

**కువైట్ సిటీ, డిసెంబరు 22:** ప్రధాని నరేంద్రమోడీని కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబా ఈ అవార్డును మోడీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో

>>2



# లోన్ యాప్స్‌కు కేంద్రం షాక్

### అప్పు ఇస్తే 10 యేళ్ల జైలు, రూ.కోటి జరిమానా

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** కేంద్రం లోన్ యాప్లు, వడ్డీ వ్యాపారులకు షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్లో అప్పు ఇచ్చేవారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష విధించనున్నట్టు

>>2

### అన్నదాతలారా! రైతు భరోసా ఎగవేతలను

# ఎదిరించండి..



### ప్రతి ఎకరాకు ఇవ్వాలని పట్టుబట్టండి

### రైతన్నలకు కెటిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు22:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే..కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైందని, విధివిధానాలు..మార్గదర్శకాలు ఏమీ అసెంబ్లీలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి ప్రభుత్వ తప్పించుకుందని పేర్కొన్నారు. రైతన్నలారా...రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒకపెద్ద దోఖా జరగబోతున్నదంటూ రైతులను అప్రమత్తం చేస్తూ రైతులకు బహిరంగ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం

>>2



# సంధ్య థియేటర్‌లో బౌన్సర్ల వీరంగం

### 'పుష్పార్జునీయం'లో విడియో వాస్తవాలు వెల్లడించిన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, డిసెంబర్ 22, ప్రభాత వార్త:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, తదనంతర పరిణామాలపై సిటీ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ ఆదివారం నాడు వీడియో విడుదల చేశారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన సిటీ పోలీసు విభాగం వార్షిక మీడియా సమావేశంలో సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటపై సిఎం రేవంత్ రెడ్డి శనివారం నాడు అసెంబ్లీలో చేసిన ప్రకటన, అనంతరం అల్లు అర్జున్ నిర్వహించిన మీడియా సమావేశంపై మీడియా అడిగిన ప్రశ్నకు సమా ధానంగా ఆయన ఈ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చినప్పుడు థియేటర్‌లోని ప్రేక్షకులతో పాటు పక్క థియేటర్లలోని ప్రేక్షకులు సైతం ఒక్కసారిగా సంధ్య థియేటర్‌కు పరుగెత్తుకు రావడం, ఈ సందర్భంగా అల్లు అల్లు అర్జున్‌తో పాటు ఆయన సతీమణి, మామ, ఇద్దరు పిల్లలను థియేటర్ లోపలికి తీసుకువెళ్లే సమయంలో ప్రేక్షకులతో పాటు పోలీసులతో బౌన్సర్లు దురుసుగా ప్రవర్తించిన దృశ్యాలు వున్నాయి. దీని తరువాత థియేటర్ లోయర్ బాల్కాని వద్ద ప్రే క్షకులు ఒక్కసారిగా అల్లు అర్జున్ వద్దకు వచ్చేందుకు ప్రయత్నించగా జరిగిన తొక్కిసలాట, ఈ సందర్భంగా అల్లు అర్జున్‌కు రక్షణగా వున్న బౌన్సర్లు పోలీసులతో పాటు ప్రేక్షకులను మరోమారు తోసివేస్తున్న దృశ్యాలు వున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో లోయర్ బాల్కాని వద్ద

>>7




